- మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో సోదాలు
- ఏకకాలంలో పలుచోట్ల దాడులు చేసిన అధికారులు
- అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో లావాదేవీలపై ఆరా
- పూర్తి వివరాలు అధికారికంగా వెల్లడిస్తామని ప్రకటన

# ఐటీ దాడుల కలకలం



ఆసిఫాబాద్: ప్రముఖ పారిశ్రామిక వేత్త నివాసం వద్ద ఐటీ దాడుల నేపథ్యంలో పోలీస్ బందోబస్తు

మంచిర్యాల, నవంబర్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం ఆదాయ పన్ను శాఖ అధికారులు చేసిన దాడులు హాట్‌టాపిక్‌గా మారాయి. మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రాలతో పాటు పలు చోట్ల దాడులు జరిగాయి. ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరి చెన్నూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వివేక్ వెంకటస్వామి మంచిర్యాల ఇంటితో పాటు హైదరాబాద్‌లోని ఆయన స్వగృహంలో ఐటీ అధికారులు ఏకకాలంలో దాడులు చేశారు. మంగళవారం ఉదయాన్నే మంచిర్యాలలోని వివేక్ నివాసానికి అధికారులు చేరుకొని బయట వారిని ఎవ్వరిని లోపలికి అనుమతించకుండా సోదాలు చేశారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ శ్రేణులు వివేక్ నివాసానికి క్యూ కట్టారు. ఇంటి ముందు కూర్చొని నిరసన తెలిపారు. దీంతో కాసేపు ఉధృకత పరిస్థితులు నెలకొన్నా పోలీసులు వారిని చెదరకొట్టి పంపించారు. సాయంత్రం వరకు సోదాలు కొనసాగాయి. బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలం రేపల్లెవాడ మహాలక్ష్మి జిన్నింగ్ మిల్లులోనూ ఐటీ దాడులు నిర్వహించారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యాపారవేత్త రఫిక్ జవాని నివాసంలోనూ సోదాలు జరిగాయి. రెబ్బన మండలం కాగజ్‌నగర్ క్రాస్‌రోడ్డులోని శ్రీనిధి కాటన్ మిల్లు, కాగజ్‌నగర్ కాటన్ మిల్లుతో పాటు కాగజ్‌నగర్‌లో ఈ మిల్లుల యాజమానుల ఇండ్లలోనూ సోదాలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో బ్యాంకుల నుంచి అధికంగా డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేసిన సంస్థలు, మిల్లులు, వ్యాపారుల ఇండ్లలో సోదాలు నిర్వహించినట్లు తెలిసింది. ఈ మధ్య కాలంలో జరిగిన డబ్బు లావాదేవీలు, ఇతర లెక్కలు అన్నింటిపైనా ఆరా తీసినట్లు తెలిసింది. ఎక్కడ ఏం జరిగింది. డబ్బులు ఏమైనా దొరికాయా.. ఎంత దొరికాయి.. అనే విషయాలు వెల్లడించలేదు. అధికారిక ప్రకటన వస్తుందని అధికారులు తెలిపారు.

## పోలింగ్ సక్రమంగా జరిగేలా చూడండి

ఎదులాపురం, నవంబర్ 21 : శాసనసభ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. శాసనసభకు సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై మంగళవారం హైదరాబాద్ నుంచి సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, రాష్ట్ర స్థాయి అధికా రులతో కలిసి ఆయన జిల్లా ఎన్నికల అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.,. పోలింగ్ రోజు అత్యవసర సేవలు కింద విధులు నిర్వహించే ఓటర్లకు ఓటు హక్కు ముందస్తుగా వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులు, ఓటరు సమాచార స్లిప్పులు త్వరితగతిన పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**గుర్తింపు కార్డు తప్పనిసరి**

ఓటు హక్కును వినియోగించుకునేందుకు గుర్తింపు కార్డు తప్పనిసరి అని జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. మంగళవారం ఆదిలాబాద్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఇంటి నుంచి ఓటింగ్, పోస్టల్ బాలెట్ల పంపిణీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన 13 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక గుర్తింపు కార్డుతో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. జిల్లాలో 765 మంది ఇంటి నుంచి ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకోనున్నారని తెలిపా రు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తా, రిటర్నింగ్ అధికా స్రవంతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ఫర్ హోం నిర్వహణకు ఏర్పాట్లు

నిర్మల్ టౌన్, నవంబర్ 21: ఈసారి మొట్టమొదటిసారిగా దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లకు పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి ఓటు వేయలేని వారికి వారికి ఓటు ఫర్ హోం కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. నిర్మల్ జిల్లాలో బుధ వారం నుంచి మూడు రోజుల పాటు ఇంటి వద్ద నుంచే ఓటు వేసుకునేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. నిర్మల్ జిల్లాలో దివ్యాంగులతో పాటు వయోవృద్ధులైన 80 ఏళ్లు పూర్తయి చేతకాని వారికి ఈ సదుపాయాన్ని కల్పించడంతో వృద్ధులంతా కూడా ఓటు హక్కు వినియోగించుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు. ఇందుకు జిల్లాలో అన్ని మండలాల్లో ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక సిబ్బందిని నియమించారు. వారికి శిక్షణ ఇచ్చారు. ఈ అధికారులందరూ కూడా ఫాం నెం. 16 ద్వారా దరఖాస్తు చేసుకున్న వయోవృద్ధులు, దివ్యాంగులకు మూడు రోజుల పాటు 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇంటికెళ్లి ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు. నిర్మల్ జిల్లాలో మొత్తం 7,23,389 మంది ఓటర్లుండగా ఇందులో 80 ఏళ్లు నిండిన వృద్ధులు, దివ్యాంగులు 21,312 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిర్మల్ నియోజకవర్గంలో ఫాం నం. డీ 12 ద్వారా 229 మంది దరఖాస్తు చేసుకోగా 180 మందిన అర్హులుగా గుర్తించారు. ఖానాపూర్‌లో 135, ముథోల్ 224 దరకాస్తు చేసుకోగా నిర్మల్‌లో 180 మంది, ఖానాపూర్‌లో 135, ముధోల్‌లో 224 మంది తమ ఓటు హక్కును అర్హులుగా గుర్తించిన అధికారులు వారు ఇంటి వద్ద ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

## జిల్లా స్థాయి పాలిటెక్నిక్ క్రీడా పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి ప్రణీత

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 21 : ఆదిలాబాద్‌లోని సంజయ్‌గాంధీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, ఖోఖో, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్, చెస్ క్రీడల్లో రెండు రోజులపాటు జరిగే జిల్లాస్థాయి పాలిటెక్నిక్ క్రీడా పోటీలను జిల్లా విద్యాశాఖాధికారిటీ ప్రణీత ప్రారంభించారు. ఆదిలాబాద్, బెల్లంపల్లి, నిర్మల్, మంచిర్యాల, ఉట్నూర్ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ప్రిన్సిపాల్ పీ భరద్వాజ పేర్కొన్నారు. గౌరవ అతిథులుగా జిల్లా క్రీడల సమాఖ్య కాంతా రావ్, జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి హాజరయ్యారు. కళాశాల విభాగాల అధిపతులు రాజ్‌కుమార్, వీరస్వామి, సుజయ్, రాజన్న, సురేశ్, పరిపాలన అధికారి రాజేశ్, వ్యాయామ అధ్యా పకులు కుమార స్వామి, అధ్యాపకులు ప్రవీణ్, గజానంద్ రావ్, రామేశ్వర్ రెడ్డి, సుధాకర్, రవికుమార్, నీల్ కమల్, విజయలక్ష్మి, క్రాంతికుమార్, జ్యోత్స్నారాణి, యశశ్రీ, సంగీత, హేమలత, మురళీకృష్ణ, కార్యాలయ సిబ్బంది ప్రవీణ్, రాజన్న, కిశోర్ కుమార్, శృతి, ఏజాజ్, శ్రీనివాస్, అహల్య, నారాయణ, లక్ష్మి, జైపాల్, అనిత, రాజమణి, నరేశ్, రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభ్యర్థులు లెక్కలను పక్కాగా చూపించాలి

నిర్మల్ టౌన్, నవంబర్ 21 : అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు లెక్కలను తప్పనిసరిగా మూడుసార్లు జిల్లా అధికారులకు సమర్పించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు, ఐఆర్ఎస్ అధికారి శ్రేయాస్ అభ్యర్థులకు సూచించారు. మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు సంబంధిత అదికారులు, పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు నిర్మల్ ఎన్నికల బరిలో ఉన్న 13 మంది అభ్యర్థుల ఖర్చుల వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన రికార్డులను పరిశీలించారు. ఈ నెల 29న చివరి విడుతగా ఎన్నికల వ్యయం సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు సాయినాథ్, లలిత, తదితరులు పాల్గొన్నారు. పోలింగ్ కేంద్రాల్లో పంపిణీ చేసేందుకు ప్రభు త్వం సరఫరా చేసిన సామగ్రి కిట్లను ఐఆర్ఎస్ అధికారి శ్రేయాస్ పరిశీలించారు. నిర్మల్ నియోజకవర్గంలోని 322 పోలింగ్ కేంద్రాలకు కిట్లను ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశం నిర్వహిస్తున్న శ్రేయాస్

## మద్యం పట్టివేత

ఆదిలాబాద్ రూరల్, నవంబర్ 21 : సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ డీ సాయినాథ్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో కలిసి వినాయక్ చౌక్ ఏరియాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా బంగారిగూడకి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహ ణకు సుమారు రూ.2 వేల విలువ చేసే 25 లిక్కర్ బాటిళ్లు తీసుకెళ్తుండగా వాటిని సీజ్ చేశారు. అతడిని అదుపులోకి తీసుకొని, ఆదిలాబాద్ ఒకటో టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయనున్నట్లు సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ డీ సాయినాథ్ తెలిపారు.

**పార్‌పెల్లి గ్రామంలో..**

లక్ష్మణచాంద, నవంబర్ 21 : పార్‌పెల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని మంగళవారం పోలీసులు పట్టుకున్నారు. సీఐ నవీన్‌కుమార్ అందించిన వివరాల ప్రకారం .... మండలంలోని పార్‌పెల్లి గ్రామంలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘి ంచి ఓ వ్యక్తి ఇంటిలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచాడు. ఆ ఇంట్లో సోదాలు చేయగా మద్యం దొరికింది. నిల్వ ఉంచిన 192 ఎంసీ క్వార్టర్లను పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ రూ.37 వేల విలువ ఉంటుందని తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



దొందారిలో పోలింగ్ భూత్‌ను పరిశీలిస్తున్న ఎన్నికల అధికారి

పెంబి, నవంబర్ 21: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఐఏఎస్ అధికారి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు గోపాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మందపల్లి, శేట్‌పల్లి, దొందారి, పోచంపల్లితో పాటు పలు గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ఓటర్లకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో సుధాకర్, ఎంపీవో రత్నాకర్ రావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

CHANGE OF NAME
I Tulsyan Neethi D/o. Sanjay Kumar Tulsyan R/o.H.No. 7-1-19, Street No.3, Dwarakanagar, Adilabad is here by Declare that Hence change my name as **"TULSYAN NEETI"** Holding Passport No.K4182439 Dt.31-07-2012 to 30-07-2017 issued at Hyderabad Hence Declared.

CHANGE OF NAME
★I **" GADDADI RAMBABU S/O VENKANNA GADDADI "** (Old name) R/o. 23-108/3, Chunnambattiwada, Mancherial, Mancherial Dist. I have Changed my name as **GEDDADI RAM BABU S/O GEDDADI VENKANNA,** (New Name)
NTK-517392

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677